ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

సోమవారం జులై 13, 2026

## రేపు ఢిల్లీకి రేవంత్ అన్న రైడ్.. నిధులు, పదవుల కోసం గట్టి ఫైట్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** అరే భాయ్, రేపు మన సీఎం రేవంత్ అన్న ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కుతున్నాడు. ఊరికే కాదు, దోస్త్.. మన గల్లీ పంచాయితీలు, నిధుల లెక్కలు తేల్చడానికే ఈ ఇస్త్రీ పట్టుడు పర్యటన..అసలు మేటర్ ఏందంటే..గోదావరి, కృష్ణా ప్రాజెక్టుల పర్మిషన్ల కోసం, పైసల కోసం కేంద్ర పెద్దల ముందట పంచ్ డైలాగులు వేయబోతున్నాడు. అంతేకాదు.. మన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలును గిర్రున తిప్పేందుకు, కేంద్రం నుంచి రావాల్సిన వాటాను లాగేందుకే ఈ స్పెషల్ ఫోకస్.. ఇక పొలిటికల్ సీన్ కూడా గట్టిగానే ఉంది. మన దగ్గర చాలా రోజుల నుంచి ఖాళీగా ఉన్న కార్పొరేషన్ నామినేటెడ్ పదవుల లిస్టును జేబులో పెట్టుకుని పోతున్నాడు. పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్లకు 'గద్దె' ఎక్కేందుకు ఏఐసీసీ హైకమాండ్‌తో ఫైనల్ టాక్స్ జరపబోతున్నాడు. మొత్తానికి రేపటి నుంచి ఢిల్లీలో రేవంత్ అన్న హడావుడి మామూలుగా ఉండదు.. పైసలు వస్తాయా, పదవులు దొరుకుతాయా అనేది చూడాలి మరి.



ఆరు హత్యల కేసులో పెను సంచలనం.. నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య 2



అయోధ్య రామమందిరం విరాళాల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు 2



ఇరాన్ రివెంజ్ లిస్ట్‌లో 13 మంది ప్రపంచ నేతలు- ఖమేనీ మెయిన్ టార్గెట్ వాళ్లే 2



మంత్రిగారికే 'చిల్లర' తిప్పలు.. మారువేషంలో బస్సెక్కిన రవాణా మంత్రికి కండక్టర్ గట్టి షాక్! 3



కాచిగూడలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాదయాత్ర



గోల్నాకలో సమస్యలు తెలుసుకుంటున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## పేరు పేరున పలకరిస్తూ...

# సమస్యలపై ఆరా తీస్తూ..

- అంబర్‌పేట గల్లీల్లో కిషన్ రెడ్డి సారు 'రౌండ్'..
- ఒక్క రోజే నియోజకవర్గం గిర్రున చుట్టేసిన కేంద్రమంత్రి!
- పొద్దుగాల నుంచి పొద్దుమీక దాకా బస్తీబాట!
- బాజా భజంత్రీల నడుమ ఎలక్షన్ క్యాంపెయిన్‌ను తలపిస్తూ హంగామా!
- గ్రేటర్ ఎన్నికలకు ఇప్పటి నుంచే 'సై' అంటున్న కమలం కేడర్..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 13:** కేంద్ర మంత్రి పదవిలో ఎంతో బిజీగా ఉన్నా.. సొంత గడ్డపై ఉన్న మమకారం ముందు ఏదైనా తక్కువేనని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సారు మరో సారి నిరూపించారు. నిన్న ఆదివారం వీలు చూసుకుని అంబర్‌పేట నియోజకవర్గంలో సారు వేసిన అడుగులు గల్లీలను ఊపేశాయి. కాళ్లకు చక్రాలు కట్టుకున్నట్లు ఒక్క రోజులోనే నియోజకవర్గాన్ని 'గిర్రున' చుట్టేసి, పబ్లిక్ సమస్యలపై అఫీసర్ల ముందే పంజా విసిరారు.

### బ్యాండు.. బాజాలు.. పూలవర్షాల మోత..!

కాచిగూడ డివిజన్‌లో మొదలైన కిషన్ రెడ్డి పాదయాత్ర గోల్నాక, అంబర్‌పేట్, బాగ్ అంబర్‌పేట్, నల్లకుంట డివిజన్ల వరకు పొద్దుగాల నుంచి పొద్దుమూకే వరకు ఏకధాటిగా సాగింది. సారు కాచిగూడలో అడుగు పెట్టడమే ఆలస్యం.. పార్టీ శ్రేణులు, అభిమానులు బ్యాండు బాజాలతో, వెల్‌కమ్ బోర్డులతో హోరెత్తించారు. మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి రావడంతో ఆ ప్రాంతమంతా వాతావరణం పండుగను తలపించింది. కిషన్ రెడ్డి సారు నవ్వుతూ అభివాదం చేస్తూ



అంబర్‌పేట పటేల్ నగర్ కిషన్ రెడ్డి సారుకు మంగళహారతితో వెల్ కమ్ చెప్తున్న మహిళలు

ముందుకు సాగుతుంటే.. స్థానిక మహిళలు ఇళ్లపై నుంచి పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

### "బాగున్నారా అక్కా.. బాగున్నావా తమ్ముడూ!"

గల్లీ గల్లీ తిరుగుతూ.. "బాగున్నారా" అంటూ ప్రతి ఒక్కరినీ పేరునా పలకరిస్తూ, పబ్లిక్ తిప్పలను లైవ్‌లో అడిగి తెలుసుకున్నడు సారు.. రోడ్లు, డ్రైనేజీలు, నీళ్ల సమస్యలను స్థానికులు సారు దృష్టికి తీసుకొచ్చిండ్రు. ఎక్కడికక్కడే అధికారులకు "వెంటనే ఈ సమస్యలు క్లియర్ కావాలె" అంటూ స్పాట్‌లోనే ఆర్డర్లు వేసిండు.

### ఎలక్షన్ క్యాంపెయిన్ లాంటి జోష్.. గ్రేటర్ ఎన్నికలకేనా ఈ స్కెచ్?

ఒక్క రోజులోనే మొత్తం నియోజకవర్గాన్ని చుట్టేయడం చూసిన జనాలు.. ఇది పర్యటనలా లేదు, పక్కా ఎలక్షన్ క్యాంపెయిన్‌లా ఉందని మురిసిపోయారు. కేంద్రమంత్రిగా ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. వీలు చూసుకుని సొంత గడ్డపై వాలిన సారును చూసి కొందరు మురిసిపోతుంటే.. "గ్రేటర్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సూటి పెడుతున్నారు భాయ్!" అంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో గట్టిగా చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా, కిషన్ రెడ్డి సారు నిన్న ఆదివారం చేసిన హడావుడితో అంబర్‌పేట నియోజకవర్గంలో జోష్ మాత్రం పీక్స్‌కు చేరింది!



## గల్లీ గల్లీ ఎమ్మెల్యే కాలేరు సారు రౌండ్స్..

### నాలా పనులకు శంకుస్థాపన చేస్తూ ఓటు ముచ్చటపై ఆరా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** వర్షాకాలం లొల్లి లేకుండా నాలాలను క్లీన్ చేయడంతో పాటు, పబ్లిక్ ఓట్ల పంచాయితీని సెట్ చేయడానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారు గల్లీ బాట పట్టారు. గోల్నాక తులసీరామ్‌నగర్ బస్తీలో రూ.28 లక్షల బడ్జెట్‌తో నాలా పూడికతీత పనులకు సారు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. లంక బస్తీ నుంచి డీమార్ట్ బస్తీ దవాఖాన వరకు 550 మీటర్ల మేర పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తీసే పనులకు స్పీడప్ చేయాలని అధికారులకు గట్టిగా ఆర్డర్ వేశారు. పనుల ముచ్చట అయిపోయాక బస్తీలో పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే సారు.. ప్రస్తుతం నడుస్తున్న ఓటర్ల జాబితా సవరణపై జనాలు అలర్ట్‌గా ఉండాలని చెప్పారు. "అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు కూడా లిస్ట్‌కెళ్లి తొలగిపోవద్దు. ఇంటికొచ్చే బీఎల్‌వో అధికారులు ఫుల్ సపోర్ట్ ఇచ్చి, మీ వివరాలను పక్కాగా నమోదు చేసుకోండి" అంటూ బస్తీ జనాన్ని నిర్ధారిస్తుంది. ఈ హడావుడిలో సారుతో పాటు బస్తీ ప్రెసిడెంట్ రాచకట్ల దేవేందర్, గండికోట జనార్ధన్, అంజయ్య చారి, ప్రభాకర్, సురేష్, ఈశ్వర్, పవన్, సంతోష్, నర్సింగ్, శివ, బాలరాజు, శంకర్, జగన్‌తో పాటు లీడర్లు, కార్యకర్తలు గట్టిగానే ఉన్నారు.



## ఓటరు లిస్టుల పేరు పక్కా..

### బాపునగర్ల మల్లికార్జున్ యాదవ్ టీం ఆట!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** అంబర్‌పేట్ డివిజన్ బాపునగర్‌ల బీఆర్ఎస్ లీడర్ మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు హెల్ప్ డెస్క్ జోరు మీదుంది భాయ్.. గల్లీల పబ్లిక్‌కి ఓటు హక్కు కల్పించడమే టార్గెట్‌గా ఈ డెస్క్ రచ్చ లేపుతోంది. రోజు వందలాది మంది జనాలు వచ్చి తమ డౌట్లన్నీ క్లియర్ చేసుకుంటుంటే, మల్లికార్జున్ యాదవ్ అండ్ టీం ఎక్కడా తగ్గకుండా ఫారాలన్నీ మస్త్‌గా భర్తీ చేసి ఫుల్ సపోర్ట్ ఇస్తున్నరు. మన గల్లీల ప్రతి ఒక్కరి పేరు ఓటరు లిస్టులో ఉండాల్సిందే అంటూ ఈ టీం చేస్తున్న హెల్ప్ చూసి లోకల్ పబ్లిక్ అంతా ఖుషీ ఖుషీగా ఉన్నరు..

## బీసీల సీన్ సితార్ కావొద్దు..

### కొత్త సీఎస్ సార్‌కి గుజ్జ సత్యం కత్తర్నాక్ అల్టిమేటం!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** మన తెలంగాణ కొత్త బాస్ సంజయ్ జాజూ సార్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గుజ్జ సత్యం గల్లీ లీడర్‌లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిండు. కలిసి ఊకే నమస్తే చెప్పి రాకుండా...బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, సబ్సిడీ లోన్‌లు వెంటనే క్లియర్ చేయవలసి గట్టిగ వినతిపత్రం ఇచ్చిండు.. రాష్ట్రంలో మెజారిటీ పబ్లిక్ మనోళ్లే సార్ ... బీసీల బడ్జెట్ దూంధాం గా పెంచాలె, హాస్టళ్ల సీన్ మార్చాలె" అని మీడియా సాబ్నే సిఎస్ సార్‌కి కరెక్ట్ టైమ్ యాక్షన్ ప్లాన్ సూచించిండు. ఈ మీటింగ్‌లో సౌత్ ఇండియా ఇన్‌చార్జ్ సూర్యనారాయణ, గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ పండరి నాథ్ అండ్ టీం అంతా కలిసి సపోర్ట్‌గా నిలబడి గట్టిగా మాట్లాడింద్రు..



## బీఆర్ఎస్ నేతల అరెస్ట్ గరం..

### అంబర్‌పేట పీఎస్‌కు కాలేరు మణికాంత్, మల్లికార్జున్ యాదవ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 13:** తెలంగాణ భవన్ల గెల్లు శ్రీనివాస్ యాదవ్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ భగ్నమైంది ..కానీ, పోలీసులు ఆయనను అక్రమంగా అరెస్ట్ చేసి అంబర్‌పేట పీఎస్‌కు తరలించడంతో సీన్ రివర్స్ అయింది. విషయం తెల్వడమే ఆలస్యం... అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపుతో బిఆర్ఎస్ లీడర్లు కదం తొక్కిన్రు.స్టేషన్ ముందట కాలేరు మణికాంత్ తన శ్రేణులను నడిపిస్తూ గెల్లు శ్రీనివాస్ కు ఫుల్ సపోర్ట్‌గా నిలబడగా, ఉద్యమ నాయకుడు మల్లికార్జున్ యాదవ్ తన మార్క్ పవర్‌తో సర్కార్ తీరుపై నిప్పులు చెరిగారు. వీళ్లతో పాటు ఆర్కే బాబు, సురేష్ గౌడ్, జెడి రాహుల్, మహమ్మద్ అమీర్ అండ్ టీం అంతా కలిసి పోలీస్ స్టేషన్ సాబ్నే గట్టిగా నిలబడి 'తగ్గేదేలే' అన్నట్టు మద్దతు ఇచ్చిన్రు..



## సీఎస్ఆర్ అవార్డ్స్ హల్చల్..


### సంజయ్ జాజూ సాబ్‌కి 'నారి నిర్మాణ' టీం ఇన్విటేషన్ !

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** తెలంగాణ పెద్ద సార్ సంజయ్ జాజూ ను మన "నారి నిర్మాణ" ఫౌండర్ మాదిరెడ్డి జగన్నాథం అండ్ టీం కలిసి, "రైజింగ్ తెలంగాణ ఎస్ఎస్ఆర్ అవార్డ్స్-2026" దావత్‌కి కత్తర్నాక్ ఇన్విటేషన్ కార్డ్‌సారు. సమాజంలో సేవ చేస్తూ దూసుకుపోతున్న తోపు సంస్థలను, లీడర్లను ఒకే వేదికపై సత్కరించడమే ఈ ప్రోగ్రామ్ ముచ్చట అని సార్‌కి విడమర్చి చెప్రిన్రు. ఎడ్యుకేషన్, హెల్త్, లేడీస్ పవర్ కోసం మన నారి నిర్మాణ పనులు సార్ ఫుల్ గా మెచ్చుకున్నరు. ఈ మీటింగ్‌లో కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ప్రతినిధి పేరం శివనాగేశ్వర్ గౌడ్, పవిత్ర మాధిరెడ్డి, పవన్ కుమార్, రాజ్ కుమార్ పాల్గొన్నరు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌తో బీజేపీ మీట్..

### ఓటర్ల జాబితా తప్పుల్లేకుండా మస్త్ కుస్తీ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ పెట్టిన అఖిలపక్ష మీటింగ్‌లో మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి లీడర్‌షిప్‌లో బీజేపీ గ్యాంగ్ ఏడెల్లి అజయ్ కుమార్, రమణ, పవన్, భరద్వాజ్ అటెండై, అదిరిపోయే సలహాలు ఇచ్చారు.జులై 31న డ్రాఫ్ట్ రోల్స్ .. అక్టోబర్ 1న ఫైనల్ లిస్ట్ పక్కా, ఈ నెలాఖరు (జులై 24) లోపు పోలింగ్ స్టేషన్ల లెక్క తేల్చాలి. 47 లక్షల పైచిలుకు ఓటర్లలో 99. 95% ఫామ్స్ పంచేసిన్రు కానీ, ఆన్‌లైన్ సబ్‌మిషన్లు, డిజిటలైజేషన్ మాత్రం ఇంకా స్లోగా సాగుతున్నయి. మన హైదరాబాద్‌లోని 4062 పోలింగ్ స్టేషన్‌లకు గాను బీజేపీ 74. 94% 3044 దీూా లను సెట్ చేసింది.ఇంకో 1018 మందిని లైన్లో పెట్టాలి. ఒక పోలింగ్ బూత్‌లో 1200 మంది కంటే ఎక్కువ ఉండొద్దు,ఎక్కువ ఉన్న చోట ముక్కలు చేయాలి. సోషల్ మీడియాలో ఫుల్ పబ్లిసిటీ చేయాలి, వీక్లీ వీక్లీ మీటింగులు పెట్టాలి. ఇంకా 25 లక్షల మంది ఓటర్ల మ్యాపింగ్ బాకీ ఉంది,ఉన్న దాంట్లో 39% తప్పులు ఉన్నాయి. ఓటర్ల జాబితా పారదర్శకంగా క్లీన్ అవ్వాలంటే...అన్ని పార్టీలు ఏకం చేయాలని బీజేపీ పార్టీ తరపున కర్ణన్ సారుకు సజీషన్ చేసింద్రు



## ఓటు ముచ్చటలైతే లైట్ తీసుకోవద్దు..

### మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 13:** ఎలక్షన్ కమీషన్ పెట్టిన స్పెషల్ ఓటరు లిస్టు సవరణ (సర్) ప్రోగ్రామ్‌ను అస్సలు ఈజీగా తీసుకోవద్దని గోల్నాక మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ గల్లీ పబ్లిక్‌కి గట్టిగ కోరింది.

వివరాలు కరెక్ట్‌గా ఇవ్వకుంటే ఓటు ఎగిరిపోవడం ఖాయమని, బీఎల్‌వోలు ఇంటింటికీ వచ్చినప్పుడు ఎన్యూమరేషన్ ఫారాలు పక్కాగా నింపి, నియోజకవర్గ జనాలు ఈ ఛాన్స్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు. ఓటు హక్కు మన పవర్... అందుకే అందరూ అలర్ట్‌గా ఉండి పేరు నమోదు చేసుకోవాలని క్లియర్ కట్‌గా చెప్పింది!

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# నష్టాల నుంచి గట్టెక్కిన సూచీలు.. స్వల్ప లాభాలతో ముగిసిన మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల ట్రేడింగ్‌ను స్వల్ప లాభాలతో ముగించాయి. రోజంతా తీవ్ర ఒడిదొడుకులకు లోనైన సూచీలు, చివరి గంటలో ఐటీ షేర్లలో వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో నష్టాల నుంచి బయటపడి ఫ్లాట్‌గా ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, మెటల్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఉన్నప్పటికీ, ఐటీ రంగం మార్కెట్లను నిలబెట్టింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 47.01 పాయింట్లు లాభపడి 77,616.40 వద్ద స్థిరపడింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 4.10 పాయింట్లు మాత్రమే పెరిగి 24,211 వద్ద నిలిచింది. రోజు మధ్యలో సూచీలు నష్టాల్లోకి జారుకున్నప్పటికీ, చివరి సెషన్‌లో పుంజుకోవడం గమనార్హం. ఈరోజు ట్రేడింగ్‌లో ఐటీ రంగం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా వంటి అగ్రశ్రేణి ఐటీ కంపెనీల షేర్లు నిఫ్టీలో టాప్ గెయినర్స్‌గా నిలిచాయి.



# డ్రగ్స్‌కు దూరం.. చదువుకు జై....
# ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌లో 'దీక్షారంభ్'

## కొత్త లాయర్ల కోసం 10 రోజుల స్పెషల్ క్లాసులు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:**
హైదరాబాద్ ఐఎఫ్ఏఐ లా స్కూల్‌లో కొత్తగా చేరిన విద్యార్థులకు దిశా-నిర్దేశం చేశారు. పది రోజుల "దీక్షాభ్--2026" ఓరియంటేషన్ ప్రోగ్రాం సోమవారం ఐఎఫ్‌హెచ్‌ఈ ఆడిటోరియంలో మస్తు ఘనంగా ప్రారంభమైంది. ఇయ్యాల్టి 13 నుండి ఈ నెల 24 వరకు నడిచే ఈ ముచ్చట ద్వారా కొత్త విద్యార్థులకు కాలేజీ వాతావరణం, చదువుల రూల్స్, లాయర్ వృత్తిలో ఉండాల్సిన నీతినిజాయితీలపై పక్కా మార్గదర్శకత్వం ఇస్తారు. ఎవరెవరు ఏమన్నారంటే..ప్రొఫెసర్ డాక్టర్ జి. బి. రెడ్డి ముఖ్య అతిథి, కొచ్చి నల్సార్ మాట్లాడుతూ "విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకుని, క్రమశిక్షణతో చదవాలి. కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంచుకుని సొసైటీకి బాధ్యతగా ఉంటూ కిర్రాక్ న్యాయవేత్తలుగా ఎదగాలె" అని సూచించారు. పి. సీతారాం (గౌరవ అతిథి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో మాట్లాడుతూ.. "యువతనే దేశానికి బ్యాక్‌బోన్. గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి. సోషల్ మీడియాను పద్ధతిగా వాడుతూ, చట్టాన్ని గౌరవించాలె" అని పేర్కొన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ టి. కోటి రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ కొత్త జనాలు అందరికీ వెల్‌కమ్ చెప్పారు. చదువుతో పాటు ఆటపాటల్లో కూడా దూసుకుపోవాలన్నారు. ఇక..ప్రొఫెసర్ డాక్టర్ పి. రవిశేఖర రాజు లా స్కూల్ డైరెక్టర్)




మాట్లాడుతూ"ఈ 'దీక్షారంభ్' ద్వారా కాలేజీ కల్చర్ ఏంటో తెలుస్తుందని, ఈ ఛాన్స్‌ను వాడుకుని లాయర్ కెరీర్‌కు గట్టి పునాది వేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం మొదట్లో డాక్టర్ ఎ. అరుణ్ కుమార్ (అసిస్టెంట్ డీన్) కొత్త విద్యార్థులకు, వాళ్ల పేరెంట్స్‌కు ఆప్యాయంగా స్వాగతం పలికి ప్రోగ్రామ్ ముచ్చట్లను చెప్పగా.. ముగింపులో డా. గౌరీ బి. చానాల్ (అకాడెమిక్ కోఆర్డినేటర్) అందరికీ థాంక్స్ చెప్పారు. జులై 24 దాకా సాగే ఈ 10 రోజుల ముచ్చటలో నిపుణుల లెక్చర్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు మస్తుగా ఉంటాయని చెప్పారు.




# ఆరు హత్యల కేసులో పెను సంచలనం..
# నిందితుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షాబాద్ ఆరు మర్డర్ల కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్ మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో ఓ వెంచర్ వద్ద అతని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ గ్రామం అతని మేనమామ స్వగ్రామంగా తెలుస్తోంది. రాజ్‌కుమార్ మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే డయల్-100కు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, మృతదేహం సమీపంలో విషం బాటిల్ కనిపించినట్లు సమాచారం. రాజ్‌కుమార్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. జులై 10వ తేదీ అర్ధరాత్రి రాజ్‌కుమార్ ఆరుగురిని హత్య చేశాడు. అతడిపై ఈ ఏడాది మే 16న పోక్సో కేసు నమోదైంది. బెయిల్‌పై విడుదలైన అతడు మొదట తనపై ఈ కేసు పెట్టిన బాలిక తల్లి, నాయనమ్మలను చంపాడు. తరువాత బాలికను అక్కడ నుంచి దైవాలగూడ అనే మరో గ్రామానికి తీసుకువెళ్లి అక్కడ చెరువు దగ్గర ఆమెను గొంతుకోసి చంపాడు. తరువాత అదే గ్రామంలోని తన ఇంట్లో భార్య, ఇద్దరు పిల్లలను చంపాడు. అరగంటలో ఆరు హత్యలతో సంచలనం సృష్టించిన అతడి కోసం పోలీసులు 12 బృందాలతో తీవ్రస్థాయిలో వేట సాగించారు. అయితే, చివరికి అతడు ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది.



# దేవాదుల ఎత్తిపోతలను పరిశీలించిన
# భట్టి విక్రమార్క, ఉత్తమ్, పొంగులేటి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:**
దేవాదుల ఎత్తిపోతలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రుల ఉత్తమ్, పొంగులేటి పరిశీలించారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ టెస్టింగ్ ప్రాసెస్ పూర్తి కానుందని ఉత్తమ్? తెలిపారు. మూడు బ్యారేజ్‌లకు మరమ్మతు చేసేందుకు ఐఐటీ బాంబేతో రీడిజైన్ చేస్తున్నామన్నారు. వచ్చే వేసవి నాటికి పనులు పూర్తిచేసి, నీటిని నిల్వ చేస్తామని పేర్కొన్నారు.

'కన్నెపల్లి నుంచి ఎత్తిపోయడం లేదని ప్రతిపక్షాలు చేసేది దుష్ప్రచారం. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని అన్నారంలో ఎత్తిపోయాల్సి ఉంటుంది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ఫౌండేషన్ అనుమానాస్పదంగా ఉంది. కన్నెపల్లి నుంచి అన్నారం, సుందిళ్ల తర్వాతే ఎల్లంపల్లిలోకి ఎత్తిపోయాలి. సాంకేతికంగా కన్నెపల్లి నుంచి నేరుగా ఎల్లంపల్లికి తరలించే అవకాశం లేదు. మేడిగడ్డ నుంచి కన్నెపల్లి పంప్‌హౌస్ 18 కి.మీ. దూరంలో ఉంది. మేడిగడ్డ గేట్లు మూసేసి 18 కి.మీ. వెనక్కి నీటిని పంప్ చేయలేం. గేట్లు కిందికు దించి నీరు నిల్వ చేస్తే మేడిగడ్డ బ్యారేజ్ కొట్టుకుపోతుంది. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల్లో కూడా నాణ్యతాలోపం ఉంది. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఒకే ప్రాజెక్టు వారి హయాంలోనే కూలింది. ప్రజల దృష్టిని మరల్చేందుకే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. అని ఉత్తమ్? పేర్కొన్నారు.

# అయోధ్య రామమందిరం విరాళాల కేసులో
# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** అయోధ్య రామమందిరం విరాళాల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం, యూపీ ప్రభుత్వం,



శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌కు నోటీసులు ఇచ్చింది. సీజేఐ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. సిట్ దర్యాప్తు పురోగతిపై స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని సీజేఐ ఆదేశించింది. కోర్టు పర్యవేక్షణలో సీబీఐ దర్యాప్తు, స్వతంత్ర ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని పిటిషనర్లు కోరారు. సిట్ నివేదిక పరిశీలించి సీబీఐ దర్యాప్తునకు ఉన్న అవకాశాలు పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. కేసు తదుపరి విచారణలోపు సిట్ దర్యాప్తు నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

# ఇరాన్ రివెంజ్ లిస్ట్‌లో 13 మంది ప్రపంచ నేతలు

### - ఖమేనీ మెయిన్ టార్గెట్ వాళ్లే

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:**
మాజీ సుప్రీం లీడర్ దివంగత అయతుల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత అమెరికా, ఇజ్రాయెల్ నేతలపై ఇరాన్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతోంది. ఈ నేపథ్యంలోనే ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ తన మొదటి బహిరంగ ప్రసంగం చేస్తూ, 13 మంది ప్రపంచ నేతలతో కూడిన ఒక 'రివెంజ్ లిస్టు'ను ప్రకటించారు. ఇరాన్ జాతీయ దినపత్రిక 'హమ్‌షాహ్రి' శనివారం రాత్రి ఈ జాబితాను ఆన్‌లైన్‌లో ప్రచురించింది. ఈ రివెంజ్ లిస్ట్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ రివెంజ్ లిస్ట్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్



నెతన్యాహు ముఖాలపై స్నైపర్ గన్ గురిపెట్టినట్లు చూపించారు. మిగిలిన 11 మంది నేతలు ఆరెంజ్ కలర్ జైలు దుస్తుల్లో ఉన్నారు.

ఆ 11 మందిలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రీడ్రిచ్ మెర్జ్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, అమెరికా సెంట్రల్ కమాండ్ కమాండర్ బ్రాడ్ కూపర్, ఇజ్రాయెల్‌లో అమెరికా రాయబారి మైక్ హక్కబీ, ఇజ్రాయెల్ రక్షణ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఇయాల్ జమీర్, ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ ఉన్నారు.

# 'హిందూ రాష్ట్రం' అంటూ
# బాబా రాందేవ్ వ్యాఖ్యలు.. విపక్షాల ఆగ్రహం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:**
యోగా గురువు బాబా రాందేవ్ చేసిన "హిందూ రాష్ట్రం" వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ, మతపరమైన చర్చలకు దారితీశాయి. భారతీయులందరి పూర్వీకులు ఒక్కరేనని, అందువల్ల హిందూ రాష్ట్రం అనే భావన పట్ల మైనారిటీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై విపక్ష నేతలు, మత పెద్దల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న బాబా రాందేవ్, 2009లో తాను ఇస్లామిక్ దేవ్‌బంద్‌ను సందర్శించిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. "మన మతాలు వేరు కావచ్చు, కానీ మనందరి పూర్వీకులు సనాతన హిందూ ఆర్య-వైదికులే. అందుకే హిందూ రాష్ట్రం అనే ఆలోచన పట్ల ఎవరూ




భయపడాల్సిన పనిలేదు. భారతదేశంలో ముస్లింలు, క్రైస్తవులకు ఎలాంటి ముప్పు ఉండదు" అని ఆయన భరోసా ఇచ్చారు. తమ మత విశ్వాసాలను అనుసరిస్తూనే, పూర్వీకుల సంప్రదాయాలను గౌరవించాలని ఆయన సూచించారు.

# అమెరికా బేస్‌లపై ఇరాన్ దాడులు

### - పశ్చిమాసియాలో మళ్లీ క్షిపణుల మోత

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:**
ఇరాన్, అమెరికా మధ్య పరస్పర దాడులతో పశ్చిమాసియా మరోసారి దద్దరిల్లింది. బహ్రెయిన్, జోర్డాన్, కువైట్‌లోని ఖూ సైనిక కేంద్రాలే లక్ష్యంగా IRGC క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగింది. బహ్రెయిన్‌లోని అమెరికా డ్రోన్ ఫ్లీట్, రెండు క్షిపణి లాంచర్లు, క్షిపణులను నిల్వ చేసిన గిడ్డంగులను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ప్రతీకారంగా అమెరికా సెంట్రల్ కమాండ్ ఇరాన్ భూభాగంలో లోపలి ప్రాంతాల్లో క్షిపణుల వర్షం కురిపించింది.



హార్మూజ్ జలసంధి తమ నియంత్రణలోనే ఉందని అమెరికా, కాదు తమ నియంత్రణలోనే ఉందని ఇరాన్ ప్రకటించుకున్నాయి. ఒమన్ తీరంలోని జలసంధిలో ఆదివారం ఒక కంటైనర్ నౌకపై ఇరాన్ దాడి చేయడంతో మొదలైన దాడులు ఇంకా కొనసాగుతున్నాయి. తమ దేశంపై అమెరికా చేసిన దాడులకు ప్రతీకారంగా ఉదయం నుంచే గల్ఫ్ దేశాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది.

# గోవధ కేసు.. సీఎం విజయ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** ఆవులు, దూడల వధపై మద్రాస్ హైకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలకు సుప్రీంకోర్టు సోమవారం తాత్కాలికంగా నిలిపివేసింది. బక్రీద్ సందర్భంగా మాత్రమే కాకుండా ఏ రోజూ రాష్ట్రంలో ఆవులు, దూడలను వధించకుండా చర్యలుతీసుకోవాలని హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం హైకోర్టు ఆదేశాల అమలుపై స్టే విధిస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 1958 తమిళనాడు జంతు సంరక్షణ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టు సంపూర్ణ నిషేధం విధించిందని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ చట్టం ప్రకారం



10 ఏళ్లు దాటిన లేదా వ్యవసాయం, సంతానోత్పత్తికి పనికిరాని పశువులకు సంబంధిత అధికారుల ధ్రువీకరణతో వధకు అనుమతి ఉందని ప్రభుత్వం వాదించింది. అలాంటి చట్టపరమైన వెసులుబాట్లు ఉన్నప్పటికీ అన్ని సందర్భాల్లోనూ వధను పూర్తిగా నిషేధించడం చట్ట పరిధిని మించిపోయిన చర్య అని పేర్కొంది.



# పదేళ్ల పాటు సింగరేణిని
# కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారు

### - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:** సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇయ్యాల (సోమవారం) కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం డెడ్‌లాక్ అయ్యిందా

### - పీయూశ్ గోయల్ ఇచ్చిన క్లారిటీ ఇదే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన (డెడ్ లాక్) ఏర్పడిందనే వార్తలను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఖండించారు. "ఆ వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం, తప్పుదోవ పట్టించేవి" అని పేర్కొన్నారు. ఇరుదేశాలు పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని చేసుకునేందుకు కట్టుబడి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అమెరికాతో త్వరగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి బదులుగా, మరింత మెరుగైన ఒప్పందం కోసం భారత్ చర్చలను ఆలస్యం చేస్తోందని ఒక అంతర్జాతీయ వార్త సంస్థ



కథనాన్ని ప్రచురించింది. దీనిని పీయూశ్ గోయల్ ఎక్స్ వేదికగా ఖండించారు. ఆ వార్త పూర్తిగా అవాస్తవం, నిరాధారం, తప్పుదోవ పట్టించేది అని అన్నారు. జూన్ నెలలో యూఎస్ వాణిజ్య ప్రతినిధి (యూఎస్‌టీఆర్) జేమీసన్ గ్రీర్ దిల్లీ సందర్శించినప్పుడు ఆయనతో 'ఫెంటాస్టిక్ మీటింగ్స్' జరిగాయని తెలిపారు. ఇరుదేశాలు సమతుల్యమైన, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోవడానికి కట్టుబడి ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు.

# తెలంగాణ టీచర్లకు గుడ్‌న్యూస్.. త్వరలోనే మరో టెట్ పరీక్ష

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 13:**
తెలంగాణలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్-సర్వీస్ టీచర్లకు రాష్ట్ర విద్యాశాఖ శుభవార్త చెప్పింది. పదోన్నతులు, ఉద్యోగ అర్హతల కోసం టెట్ అర్హత సాధించాల్సిన ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా స్పెషల్ టీజీ-టెట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఈ. నవీన్ నికోలస్ సమర్పించిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టీచర్లుగా పనిచేస్తూ.. ప్రమోషన్ల కోసం ఎదురుచూసే టీచర్లకు ఇది మంచి అవకాశమనే చెప్పాలి. ఈనెల 21న స్పెషల్ టెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తామని, సెప్టెంబర్ 7,8,9 తేదీల్లో ప్రత్యేక టెట్ పరీక్షలు నిర్వహిస్తామని డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు.




సాధారణ టెట్‌కు అదనంగా ఈ పరీక్షను నిర్వహించడం ద్వారా ఇప్పటివరకు టెట్ అర్హత సాధించని ఉపాధ్యాయులకు మరో అవకాశం కల్పించనున్నారు. దీంతో పదోన్నతులు, సేవా నిబంధనలకు అవసరమైన టెట్ అర్హత పొందేందుకు వేలాది మంది ఉపాధ్యాయులకు అవకాశం లభించనుంది.

# నోటీసులపై వివరణ ఇచ్చిన మెటా

### - పరిశీలించి చర్యలు తీసుకుంటామన్న కేంద్రం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:**
ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారుల లైంగిక దోపిడీకి సంబంధించిన ప్రకటనలు కనిపించాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటీసులకు మెటా వివరణ ఇచ్చింది. ఈ మేరకు మెటా స్పందనను పరిశీలిస్తున్నామని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ వెల్లడించారు. దీనిని పరిశీలించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. స్కామ్ కంటెంట్‌కు సంబంధించి మేము




మెటాకు నోటీసు జారీ చేశాం. దానికి వారి నుంచి స్పందన అందింది. ప్రస్తుతం అది పరిశీలనలో ఉంది. ఆ స్పందనను పరిశీలించిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటాము." అని కృష్ణన్ పేర్కొన్నారు. కాగా, స్పందన ఇవ్వడానికి చివరి గడువు రోజైన శనివారం మెటా ఈ సమాధానం అందిచింది. ఇక ఇన్‌స్టాగ్రామ్‌లోని పెయిడ్ ప్రకటనల్లో పిల్లల లైంగిక దోపిడీ, వేధింపుల కంటెంట్ ఉండటంపై ప్రభుత్వం ఇటీవల మెటాకు కఠినమైన నోటీసు జారీ చేసింది.

# షాబాద్ ఘటనకు
# సీఎం రేవంత్ వైఫల్యమే కారణం: హరీశ్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:**
సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఇయ్యాల (సోమవారం) నారాయణ ఖేడ్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, SIR పై అవగాహన సదస్సుకు మాజీ మంత్రి హాజరై మాట్లాడారు. షాబాద్‌లో ఆరుగురి హత్య ఘటనకు



సీఎం రేవంత్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. రాజకీయాల కోసం పోలీసులను వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు చిన్న పోస్టు పెడితే సాయంత్రానికి అరెస్ట్ చేస్తున్నారని.. ఆ సైకో (రాజ్‌కుమార్)ను అరెస్ట్ చేసి ఉంటే ఈ హత్యలు జరిగేవి కాదు కదా అని ప్రశ్నించారు.

RRR
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# నాగార్జునపై ఒట్టేసి చెబుతున్నా..
# అక్కినేని ఫ్యామిలీలోనే బెస్ట్ యాక్టర్ అఖిల్: ఆర్జీవీ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 13:** టాలీవుడ్ సీనియర్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ యంగ్ హీరో అక్కినేని అఖిల్ పై సంచలన ట్వీట్ చేశారు. రెండు రోజుల క్రితం అఖిల్ హీరోగా నటించిన చిత్రం 'లెనిన్' ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రూరల్ ఎమోషనల్ డ్రామా ప్రేక్షకులతో పాటు సినీ విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ క్రమంలోనే వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియా వేదికగా ఈ సినిమాపై, అఖిల్ నటనపై చేసిన ఒక సంచలన ట్వీట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర వైరల్‌గా మారింది. అఖిల్ నటనను ఆకాశానికెత్తుతూ వర్మ తనదైన శైలిలో స్పందించారు.ఆర్జీవీ తన ట్వీట్‌లో "హే అఖిల్.. నేను ఇప్పుడే 'లెనిన్' సినిమా చూశాను. సినిమా చాలా అద్భుతంగా ఉంది. ఇది పక్కన పెడితే.. అక్కినేని ఫ్యామిలీ మొత్తంలోనే నువ్వే బెస్ట్ యాక్టర్ (ఉత్తమ నటుడివి) అని నేను రియలైజ్ అయ్యాను. ఈ మాటను మీ నాన్న నాగార్జునపై ఒట్టేసి మరీ చెబుతున్నాను. రా గోపాల్ వర్మ ట్విట్టర్ (X) వేదికగా ప్రశంసల వర్షం కురిపించారు.





## శృంగార భంగిమలతో అల్లాడిస్తున్న.. ప్రియాంక ఖోల్డేడే

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 13:** మరాఠీ టెలివిజన్, సినిమా పరిశ్రమకు చెందిన యువ నటి థియేటర్ రంగంలోకి ఎంట్రీ తన ప్రతిభను చాటుకోవడంతో బుల్లితెర, వెండితెర మీద అవకాశాలు వచ్చాయి. ఇక సోషల్ మీడియాలో యమా యాక్టివ్‌గా ఉండే గ్లామర్ క్వీన్.. శృంగార భంగిమలతో కుర్రకారుల గుండెల్లో గిలిగింతలు పెడుతుంటుంది. తాజా పోస్టు చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండిగ్‌గా మారాయి.






## 'లెనిన్'పై చిరంజీవి ప్రశంసల జల్లు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 13:** టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో మెగాస్టార్ చిరంజీవి తనకు నచ్చిన సినిమాలు విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతున్నప్పుడు లేదా మంచి స్పందన అందుకున్న చిత్రాలను సోషల్ మీడియా వేదికగా ప్రశంసించడం తెలిసిందే. తాజాగా అక్కినేని అఖిల్ హీరోగా, భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించిన 'లెనిన్' చిత్రం విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా చిరంజీవి సోషల్ మీడియా వేదికగా చిత్రంతో పాటు అఖిల్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లెనిన్ గురించి అద్భుతమైన స్పందనలు వింటున్నాను. ముఖ్యంగా అఖిల్ అక్కినేని నటనకు అన్ని వర్గాల నుంచి ఏకగ్రీవ ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా ఉంది.అఖిల్ నాకు మరో కుమారుడిలాంటి వాడు. ప్రతి సినిమాతో నటుడిగా అతడు మరింత ఎదుగుతున్న తీరు చూసి చాలా సంతోషంగా ఉంది" అని చిరంజీవి పేర్కొన్నారు. అలాగే, "నా ప్రియ మిత్రుడు నాగార్జున గారికి, చిత్రంలోని నటీనటులకు, సాంకేతిక బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలిపాడు.



## అందాలతో కాకరేపిన హాట్ బ్యూటీ..

ఎలా రెచ్చిపోయిందో మీరే చూడండి

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 13:** తాజాగా స్టన్నింగ్ లుక్స్ వదిలింది యంగ్ అండ్ హాట్ లేడీ దిశా పటాని. అందాలు చూపిస్తూ కుర్రకారులో సెగలు పుట్టించింది. దీంతో ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోస్ వైరల్ అవుతున్నాయి.






## అందాలు ఆరబోసిన చైత్ర..

ఈ బ్యూటీని చూడటానికి రెండు కళ్లు చాలవు బ్రో.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 13: చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న కన్నడ హీరోయిన్ చైత్ర జె. ఆచార్.. సోషల్ మీడియాలో తరచుగా తన ఫోటోలు, వర్కౌట్ వీడియోలు షేర్ చేస్తూ వస్తోంది. తన లేటెస్ట్ ఫొటోలతో తనలోని గ్లామర్ యాంగిల్ ని నెటిజన్లకు పరిచయం చేసింది. సినిమాల్లో పద్ధతిగా కనిపించే ఈ బ్యూటీ పోస్ట్ చేసిన ఫోటోలు మీరూ చూసేయండి.

## బిగ్ బాస్ బ్యూటీ యాషిక ఆనంద్.. పరువాల విందు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 13:** క్రేజీ స్టార్ అయిన యషికా బిగ్ బాస్ 3 తమిళ్ సిరీస్‌లో కూడా ఎంట్రీ ఇచ్చి... బుల్లితెరపై సందడి చేసింది. ఢిల్లీలో పుట్టి... చెన్నైలో సెటిలైన ఈ బ్యూటీ ఫ్యాషన్ మోడల్, టీవీ నటిగా కెరీర్ ప్రారంభించిన ఈ పంజాబీ ఫ్యామిలీ నటి పరువాల విందుతో కేక పెట్టిస్తోంది..



## 9 మంది పిల్లల తల్లి.. ప్రియుడితో దొరికిపోయాక కట్టుకున్నోడిని ఖతం చేసింది!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** పాడుగాను.. ఆ లవ్వాట కాస్త లంపటంగా మారి కట్టుకున్న మొగుడి ప్రాణాలను బలితీసుకుంది. గుజరాత్‌లోని గణేష్‌పుర గ్రామంలో వెలుగుచూసిన ఈ దారుణమైన మర్డర్ మిస్టరీ కథ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.వ్యవసాయ కూలీ పనులు చేసుకునే గమాభాయ్ ఠాకూర్‌కు, నర్మద అనే ఆమెతో పెళ్లయి ఏకంగా 9 మంది పిల్లలు ఉన్నారు. అయినా సరే నర్మదమ్మ మనసు మాత్రం పక్క ఊరి ప్రేమ్‌జీ పటేల్ అనే ప్రియుడి వైపు మళ్లింది. జూలై 8వ తేదీ రాత్రి మొగుడు ఇంట్లో లేని టైం చూసి ప్రియుడిని రూమ్‌లోకి రప్పించుకుంది. కట్ చేస్తే.. అనుకోకుండా అదే టైంకి మొగుడు గమాభాయ్ ఇంటికొచ్చి, వీళ్లిద్దరి రాసలీలలను లైవ్‌లో చూసి షాకయ్యాడు. గట్టిగా నిలదీసి పంచాయితీ పెట్టేసరికి, కోపంతో ఊగిపోయిన కిలాడీ పెళ్లాం చెక్క పలకతో మొగుడి తలపై దంచికొట్టింది. ఆయన కిందపడగానే.. ప్రియుడు, ఇంకొకడితో కలిసి తాడుతో గొంతు గట్టిగా నులిమి ఊపిరాడకుండా చేసి చంపేసింది.మరుసటి రోజు పొద్దుగాల ఏమీ తెల్వనట్టు ముఖం పెట్టి.. "నా మొగుడికి గుండెపోటు వచ్చి సచ్చిపోయిండ్రోయ్" అంటూ ఊరంతా నమ్మించి కథ నడిపించింది. కానీ పోలీసులకు డౌట్ వచ్చి బాడీని పోస్ట్‌మార్టమ్‌కు పంపితే.. గొంతు నులిమి హత్య చేసినట్టు డాక్టర్లు పక్కా రిపోర్ట్ ఇచ్చారు. దాంతో పోలీసులు నర్మదను, ఆమె ప్రియుడిని లోపలికి తోసి థర్డ్ డిగ్రీ ఇస్తే అసలు సీన్ ఒప్పుకున్నారు. మొగుడిని చంపి, ప్రియుడితో ఎంజాయ్ చేద్దామనుకున్న ఆ మాయదారి ముండ జైలు పాలైంది. తండ్రి మట్టిపాలై, తల్లి జైలుకెళ్లడంతో.. ఆ 9 మంది పసిపిల్లలు దిక్కులేకుండా అనాథలుగా మారడం అందరినీ కన్నీళ్లు పెట్టిస్తోంది.


## మంత్రిగారికే 'చిల్లర' తిప్పలు..

మారువేషంలో బస్సెక్కిన రవాణా మంత్రికి కండక్టర్ గట్టి షాక్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 13:** జనాలు పడే తిప్పలు ఎట్లుంటాయో లైవ్‌లో చూద్దామని మారువేషంలో బస్సెక్కిన కర్ణాటక రవాణా శాఖ మంత్రి బైరతి సురేష్ సారుకు గట్టి అనుభవం ఎదురైంది. మొహానికి మాస్క్ తగిలించుకుని సాధారణ ప్యాసింజర్‌లా రెండు గంటల పాటు దాదాపు 10 బస్సులు తిరిగిన మంత్రిగారికి ఒక కండక్టర్ అసలు సిసలైన టేస్ట్ చూపించాడు.హెబ్బాల్ నుంచి నాగశెట్టిహళ్లి బస్సులో ఎక్కిన మంత్రిగారు టికెట్ కోసం కండక్టర్‌కు వంద రూపాయల నోటు ఇస్తే.. ఆ కండక్టర్ సారు "నా దగ్గర చిల్లర లేదు భాయ్.. టికెట్ లేదు గిక్కడినే బస్సు దిగిపో!"



అంటూ మంత్రిగారినే దంచికొట్టాడు. దాంతో పబ్లిక్ రోజూ పడే చిల్లర కష్టాలు మంత్రిగారికి లైవ్‌లో తెలిసొచ్చాయి. ఇంతకు ముందే ఫన్ వరల్డ్ బస్ స్టాప్‌లో ఒక ప్యాసింజర్ చూపించినా బస్సు ఆపకుండా తుర్రుమన్న డ్రైవర్, ఈ చిల్లర పంచాయితీ పెట్టిన కండక్టర్ ఇద్దరిపై మంత్రిగారు ఫైర్ అయి, స్పాట్‌లోనే సస్పెండ్ ఆర్డర్లు ఇచ్చారు. దిగినాక కూడా ఒక ఆటో డ్రైవర్ మీటర్‌లో రూ.30 బస్సు చూపిస్తూ రూ.36 కస్టమర్‌తో పంచాయితీ పెడితే.. మంత్రిగారు మధ్యలో దూరి ఆటోవాలాకు గట్టి వార్నింగ్ ఇచ్చి మేటర్ సెటిల్ చేశారు. రవాణా శాఖలో జవాబుదారీతనం పెంచడానికే ఈ 'మాస్క్' తనిఖీలని, ముున్ముందు ఇలాంటి సర్ప్రైజ్ రైడ్లు ఇంకా ఉంటాయని మంత్రిగారు చెప్పారు. మొత్తానికి మంత్రిగారు మారువేషంలో వెళ్లి కండక్టర్ చేతిలో బుక్కైన ముచ్చట ఇప్పుడు సోషల్ మీడియాలో మస్తు ట్రెండ్ అవుతోంది!




## NBK111 షూటింగ్ అప్డేట్..

బాలయ్య.. సంజయ్ దత్‌పై కీలక సన్నివేశాల చిత్రీకరణ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 13:**
నందమూరి నటసింహం బాలకృష్ణ ప్రస్తుతం 'ఎన్‌బీకే 111' అనే వర్కింగ్ టైటిల్ తో తెరకేక్కుతున్న చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, మాస్ దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లో చిత్రీకరణ జోరుగా సాగుతున్నట్లు సమాచారం.

ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణ, సంజయ్ దత్‌లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని తెలుస్తోంది. ఈ సన్నివేశాలు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఈ ఏడాది దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఒకవేళ అనుకున్న సమయానికి పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోతే డిసెంబర్‌లో సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396